# అధ్యాయము 3

# సమాధాన బలి

సమాధాన అర్పణ అనునది లేవీయకాండములో ఇవ్వబడిన అర్పణలలో మూడవది. లేవీయకాండములో దేవుడు మాట్లాడిన ఇశ్రాయేలీయులకు ఈ అంశము తెలియనిది కాదు; లేవీయకాండములోని నియమాలు ఇవ్వక మునుపే వారు సమాధాన అర్పణలను ఇచ్చారు (నిర్గమ. 20:24; 24:5). అధ్యాయములు 3 మరియు 7లో, ప్రత్యక్ష గుడారము యొద్ద ఆయన ప్రజలు సమాధాన అర్పణలు అర్పించినప్పుడు వారు అనుసరించుటకు దేవుడు కొన్ని నియమాలను ఇచ్చెను.

"సమాధాన అర్పణ" అనునది హెబ్రీ పదమైన שְׁלָמִים (షెలామిమ్) నుండి అనువదించబడెను, అది שֶׁלֶם (షెలెమ్) యొక్క బహుళ రూపము ఈ పదము שָׁלוֹם (*షాలోం*) అను పదమునకు సంబంధించినది, అనగా "సమాధానము." *షాలోం* అనునది "పరిపూర్ణత," "శ్రేయస్సు," మరియు విజయవంతము"గా నిర్వచించబడెను.[1] *షాలోం* అనగా "*సంపూర్ణత, పరిపూర్ణత, సరళత/మాధుర్యము*" లాంటిది మరియు ఈ విధమైన అర్పణ "ఈ 'సంపూర్ణతను' గెలుచుకొనుటకు లేదా కనీసము బలపరచుటకు అను ధ్యేయమును కలిగియుంది" అని George A. F. Knight చెప్పెను. *షెలామిమ్* అను పదము బహువచనములో ఉన్నది గనుక, *"సమాధాన నిబంధనలో లేదా సామరస్యంలో లేదా సంపూర్ణతలో, లేదా సహవాసములో దేవునితో నిలచియుండుట"* అని సూచిస్తుందని ఆయన చెప్పెను.[2] Gordon J. Wenham, "సమాధాన అర్పణకు" సంబంధించిన పదము యొక్క అర్థములను చర్చించిన తరువాత, ఇది *షాలోం*కు అనుసంధానించబడాలి అని చెప్తూ ముగించెను. ఆయన ఇలా చెప్పెను,

> హెబ్రీలో సమాధానము అనగా యుద్ధము లేనిదాని కంటే ఎక్కువ. నిజమైన సమాధానము అనగా ఆరోగ్యము, శ్రేయస్సు, మరియు దేవునితో సమాధానము, అనగా, రక్షణ. సమాధానము యొక్క ఈ విధమైన అర్థము అనేకమైన ప్రాచీన మరియు నవీన ప్రజలచే అంగీకరించబడెను [పాత నిబంధన] యొక్క రుజువుకు ఎక్కువ న్యాయము చేసినట్లు కనబడుతుంది.[3]

లేవీయకాండము 7:11-36లోని అదనపు సమాచారముతో అధ్యాయము 3లో సమాధాన అర్పణను గూర్చి వివరించబడెను. మునుపటి రెండు అర్పణలవలె, ఇదియు కూడా స్వేచ్ఛార్పణ, "దహనబలి ద్రవ్యముపైని" అర్పించబడు అర్పణగా పిలువబడెను మరియు ఇది "యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము"గా ఉంది (3:5, 16). దహనబలి వలె కాక, అది "ప్రాయశ్చిత్తము" కొరకని చెప్పబడలేదు. ఇంకను, అర్పణను అర్పించువాడు తన చెయ్యిని బలిగా అర్పించబడు జంతువు తలమీద ఉంచాలి (3:2,

8, 13) మరియు జంతువు యొక్క రక్తము బలిపీఠము మీద ప్రోక్షించబడాలని చెప్పబడిన సత్యములు సమాధాన బలి యొక్క ఒకే ఉద్దేశమును తెలియజేస్తాయి. అదేదనగా పాపక్షమాపణ.

సమాధాన అర్పణకు సంబంధించిన అనేక ఆజ్ఞలు మునుపు అర్పణలకు ఇచ్చిన ఆజ్ఞలతో సమాంతరముగా ఉన్నాయి. ఒక వ్యత్యాసము ఏమనగా సమాధాన అర్పణగా అర్పించవలసిన జంతువు మగదైనను లేదా ఆడుదైనను కావచ్చు, కానీ దహన బలిగా అర్పించబడు జంతువు మాత్రము కేవలము మగదై ఉండాలి. అయితే, సమాధాన అర్పణకు మరియు మునుపు అర్పించబడిన అర్పణలకు ప్రాథమిక వ్యత్యాసము ఏమనగా మాంసము ఏమాయెను అనునదియే. అర్పణగా చేయబడిన జంతువు యొక్క కొన్ని భాగములు (లేవీయకాండము 3లో చెప్పబడినవి) బలిపీఠము మీద కాల్చబడెను మరియు దాని యొక్క మిగతా భాగములు యాజకులు తినేవారు (ధాన్యనైవేద్యముల వలె), జంతువు యొక్క ఎక్కువ భాగము మాత్రం అర్పణను తెచ్చినవారు తింటారు. ఆ మాంసమును తన కుటుంబీకులకు మరియు స్నేహితులకు పంచవచ్చు. బైబిల్ యొక్క ఎక్కువ వెర్షన్లు "సమాధాన అర్పణ" (KJV; NKJV; ESV) లేదా "శ్రేయస్సు కొరకైన అర్పణ" (NRSV; NJPSV) లేదా ఇతరులు అర్పణ యొక్క అధిక భాగమును ఆరాధికులు మధ్య పంచబడుతుందని చెబుతారు గనుక *షెలెమ్* పదము యొక్క అక్షరార్థమును ప్రతిబింబిస్తాయి. "సహవాసపు అర్పణ," అని NIV అనువదిస్తుంది, REB "పంచబడు అర్పణ" అని పిలుస్తుంది మరియు NJB "సహవాసపు అర్పణ" అని మాట్లాడుతుంది.

మొదట పాఠకులకు ఎటువంటి అనుమానం లేకుండా తెలిసినప్పటికీ సమాధాన అర్పణ యొక్క "సహవాసమను" విషయము లేవీయకాండము 3లో[4] వివరించబడలేదు. బదులుగా, అధ్యాయములోని దేవుని నియమాలు ఏవనగా ఆరాధికుడు ఏమి తీసుకురావాలి మరియు ఆయన దానిని ఏ విధముగా అర్పించాలి. సమాధాన అర్పణగా మూడు విధములైనటువంటి జంతువులు అర్పించబడాలి.

## మందలో నుండి సమాధాన బలి (3:1-5)

**[1]అతడు అర్పించునది సమాధానబలియైన యెడల అతడు గోవులలోనిది తీసికొని వచ్చినయెడల అది మగదేగాని ఆడుదేగాని యెహోవా సన్నిధికి నిర్దోషమైన దానిని తీసికొనిరావలెను. [2]తాను అర్పించు దాని తలమీద తన చెయ్యి ఉంచి ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమున దానిని వధింపవలెను. యాజకులగు అహరోను కుమారులు బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. [3-4]అతడు ఆ సమాధాన బలిపశువుయొక్క ఆంత్రముల లోపలి క్రొవ్వును ఆంత్రములమీద క్రొవ్వంతటిని రెండు మూత్ర గ్రంథులను వాటిమీదను డొక్కలమీదనున్న క్రొవ్వును కాలేజముమీదను మూత్ర గ్రంథుల మీదనున్న వపను యెహోవాకు హోమముగా అర్పింపవలెను. [5]అహరోను కుమారులు బలిపీఠముమీద, అనగా అగ్నిమీద కట్టెలపైనున్న దహనబలి ద్రవ్యముపైని దానిని దహింపవలెను. అది యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము.**

"మందలో" - పశువులలో నుండి ఒకదానిని ఆరాధికుడు యెహోవాకు అర్పించాలి.

**వచనము 1-5.** యెహోవాకు సమాధాన అర్పణ చేయువాడు తన సొంత సంకల్పము చేత దానిని చేయాలని వివరిస్తూ ఈ అధ్యయము మొదలౌ తుంది: **అతడు అర్పించునది సమాధానబలియైన యెడల . . .** (3:1). "బలి" అని అనువదించబడిన హెబ్రీ పదము זֶבַח *(జెబెక్)*, పాత నిబంధన గ్రంథములో దాని యొక్క సామంతర క్రియాపదమైన זָבַח *(జబాక్)* తో ఉపయోగించబడింది, మరియు ఇది "భోజనము సిద్ధపాటు చేయుటకు జంతువును వధించుటను ప్రత్యేకముగా సూచిస్తుంది."[5] ఇశ్రాయేలీయులు ఇదే విషయమును పేర్కొన్నప్పటికీ (నిర్గమ. 8:27, 28; 10:25; 12:27; 18:12 చూడండి), ఈ రెండు పదములను వారు షెలామీమ్ (సమాధాన అర్పణ)కు ముందు ఉపయోగించెడివారు.[6]

ఉపోద్ఘాత వాక్యభాగములో ఎటువంటి బలవంతమును గూర్చి చెప్పబడలేదు; అర్పణ ఐచ్ఛికమైనది. యెహోవాకు సమాధాన అర్పణ చేయాలా వద్దా అనేది ఒకడు నిర్ణయించుకొనవలసినది. అతడు అర్పణను అర్పించినయెడల, యెహోవా సన్నిధికి అనగా ప్రత్యక్ష గుడారము యొద్ద యాజకుల యెదుట పెట్టుటకు, మూడు రకాల జంతువులలో ఏదైనను తీసుకొనిరావచ్చును (3:1, 7, 12).

యిష్టపూర్వకముగా సమాధాన అర్పణలను తీసుకువచ్చెడివారు కొన్ని నియమాలను పాటించాలి, ఇవి దహన బలుల నియమాలకు చాలా సమాంతరముగా ఉన్నవి.

మొదటిగా, అతడు **మగదైనను లేదా ఆడుదైనను** అర్పించవచ్చును కానీ నిర్దోషమైనదిగా ఉండాలి (3:1). సమాధాన అర్పణ స్వేచ్ఛార్పణయైన యెడల అది నిర్దోషముగా లేకున్నను అర్పించబడవచ్చును అని దేవుడు తరువాత చెప్పెను. అయితే, నిర్దోషముమైనది కానీ జంతువు నియమించబడిన అర్పణకు అంగీకరించబడదు (22:21-23).

రెండవాదిగా, అరాధికుడు జంతువును వధించే ముందు, **అతడు తన చెయ్యిని [దాని] తలమీద ఉంచవలెను** (3:2).

మూడవదిగా, అర్పించువాడు జంతువును **వధించాలని** ఆజ్ఞాపించబడెను (3:2). జంతువు చర్మమును తొలగించుటను గూర్చి లేదా కత్తిరించుటను గూర్చి చెప్పబడలేదు. అర్పణ మరొక విధంగా దహన బలి అర్పణవలె ఉన్నది గనుక, బలిని తెచ్చినవాడు ఈ బాధ్యతలను కూడా నెరవేర్చవచ్చును అని ఊహించవచ్చు.

నాలుగవదిగా, జంతువు **రక్తమును** బలులను అర్పించు **బలిపీఠము మీద ప్రోక్షించుట** యాజకుని పని (3:2).

ఐదవదిగా, అర్పణను అర్పించువాడు మాత్రమే జంతువును వధించవలెను. బలిపీఠంము మీద కాల్చుటకు అతడు జంతువు యొక్క భాగములను తొలగించాలి: **ఆంత్రముల లోపలి క్రొవ్వును ఆంత్రములమీద క్రొవ్వంతటిని, రెండు మూత్ర గ్రంథులను వాటిమీదను డొక్కలమీదనున్న క్రొవ్వును కాలేజముమీదను మూత్ర గ్రంథుల మీదనున్న వపను** (3:3, 4). "కాలేజముమీదను ఉన్న వప" అక్షరార్థంగా "కాలేజములో నున్న ఉపాంగము" అని అర్థము. అనగా "జంతువు ముందు భాగములోని క్రొవ్వు కణజాలపు పొర" అని R. K. Harrison సూచించెను.[7]

ఆరవదిగా, అప్పుడు యాజకుడు జంతువు యొక్క ఈ భాగములను **అగ్నిమీద కట్టెలపైనున్న దహనబలి ద్రవ్యముపైని దానిని దహింపవలెను.** ఫలితము ఏమనగా **అది యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము** (3:5). దేవుడు అర్పణను ఇష్టపడతాడు.

"సమాధాన అర్పణ" "దహనబలి అర్పణపై" ఎలా అర్పించబడుతుంది? ఒక సాధ్యమైన విషయము ఏమనగా వరుసగా చేయబడు బలులకు సూచనగా ఉంది. అలాంటి వరుసగా అర్పించు అర్పణలలో, సమాధాన అర్పణ ఎల్లప్పుడు చివరగా వస్తుంది గనుక దహన బలిని అర్పించిన అగ్నిలోనే ఇది అర్పించబడుతుంది. C. F. Keil and F. Delitzsch చెప్పిన విధముగా, సమాధాన అర్పణ "ఎల్లప్పుడు అనుదిన దహనబలులకు ముందు, రోజంతా కాకపోయినా, అది అంతా కాలిపోయేవరకు కనీసం మధ్యాహ్నము వరకు జరిగేది; కాబట్టి సమాధాన అర్పణ యొక్క క్రొవ్వు పదార్థము కాల్చబడుతున్న దహన బలిమీద పెట్టాలి."[8]

ఈ రెండు వచనములను పరిగణలోనికి తీసుకొనుటవలన రెండు ప్రశ్నలు రావచ్చు. మొదట, జంతువు యొక్క మిగతా భాగము పరిస్థితి ఏమిటి? యాజకులను జంతువు యొక్క భాగమును ఇచ్చుటను గూర్చి ఈ నేపథ్యములో ఏమియు చెప్పబడలేదు లేదా మిగిలినది అర్పించువాడు తినవచ్చునని చెప్పబడలేదు. ఒకడు మొట్టమొదటిగా ఈ నియమాలను చదువుచున్నట్లైతే, బలిపీఠము మీద జంతువు అంతయు అర్పించబడాలి అని ఈ నియమాలు చెప్పుట లేదు అని వారు గమనిస్తారు. "వధించబడిన జంతువు యొక్క మిగతా భాగములు ఏమైపోతవి?" అని అతడు ఆశ్చర్యపడవచ్చు. ఈ ప్రశ్నకు సమాధానము కొరకై అతడు అధ్యాయము 7ను చదవాలి.

రెండవదిగా,బలిపీఠము మీద కట్టెలపైనున్న దహన ద్రవ్యముపైని ఈ వచనములలో పేర్కొన్న భాగములను (మూత్ర గ్రంథులను మరియు వివిధ క్రొవ్వు పదార్థములను) అర్పించమని దేవుడు ఇశ్రాయేలీయులను ఎందుకు కోరెను? స్పష్టంగా, ఈ ప్రశ్నకు వాక్యభాగము సరియైన సమాధానం ఇవ్వలేదు. సాధ్యమైన అనేక విషయాలు మనసులోకి వచ్చాయి. క్రొవ్వు పదార్థముల ద్వారా వెలువడు ప్రతికూల ప్రభావము నుండి దేవుడు తన ప్రజలను రక్షిస్తున్నాడు. రోగములు అంటకుండా దేవుడు (తన ప్రజలను) రక్షించుచున్న విధానము మరొక చోట కనిపిస్తుంది. ఇక్కడ ఎందుకు లేదు? జంతువు యొక్క క్రొవ్వు భాగములు మాంసములో రుచికరమైనవిగా ఉన్నవి గనుక దేవుడు అర్పించువాని నుండి ప్రత్యేకమైన భాగములను ఆయనకివ్వమని కోరుతున్నాడు (3:16, 17 చూడండి). నిజానికి, ఈ ఆలోచనలు కేవలము ఊహాజనితములు. ముగింపులో, "దేవుడు అటువంటి నియమాలను ఎందుకు ఇచ్చెనో మనకు తెలీదు; ఆయనే చేసెనని మాత్రం మనకు నిశ్చయత ఉంది" అని చెప్పుచు తృప్తి చెందాలి మనము.

## గొర్రెల మందలలో నుండి సమాధాన బలులు (3:6-17)

సమాధాన బలిగా అర్పించబడు మరొక రకమైన జంతువు ఏమనగా "గొర్రెల మందలో" నుండి ఒకటి.

## గొర్రెపిల్లలలో నుండి సమాధానబలి (3:6-11)

**[6]యెహోవాకు సమాధానబలిగా ఒకడు అర్పించునది గొర్రెమేకలలోనిదైయెడల అది మగదేగాని ఆడుదేగాని నిర్దోషమైనదాని తీసుకొని రావలెను. [7]అతడర్పించు అర్పణము గొర్రెపిల్లయైనయెడల యెహోవా సన్నిధికి దానిని తీసికొని రావలెను. [8]తాను అర్పించు దాని తలమీద అతడు తన చేయి ఉంచి ప్రత్యక్షపు గుడారము నెదుట దానిని వధింపవలెను. అహరోను కుమారులు బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. [9]ఆ సమాధాన బలి పశువుయొక్క క్రొవ్వును ముడ్డిపూస మొదలుకొని క్రొవ్విన తోక అంతటిని ఆంత్రములలోని క్రొవ్వును ఆంత్రములమీది క్రొవ్వు అంతటిని [10]రెండు మూత్ర గ్రంథులును వాటిమీది డొక్కలపైనున్న క్రొవ్వును మూత్ర గ్రంథులమీది కాలేజముయొక్క వపను తీసి యెహోవాకు హోమము చేయవలెను. [11]యాజకుడు బలిపీఠముమీది దానిని దహింపవలెను. అది యెహోవాకు హోమరూపమైన ఆహారము.**

**వచనము 6. మందలలో నుండి** తెచ్చు సమాధాన బలిని గూర్చిన నియమము ఇలా మొదలాయెను, అది **మగదేగాని ఆడుదేగాని నిర్దోషమైనదాని తీసుకొని రావలెను.** "మందలో నుండి" రెండు విధములైన అర్పణలను సూచిస్తుంది వాక్యభాగము: "గొర్రెపిల్ల" (3:7-11), మరియు "మేక" (3:12-17).

**వచనములు 7-11.** గొర్రెపిల్లను అర్పించుటకు ఇవ్వబడిన నియమాలు 3:2-5లో ఇచ్చిన పశువుల అర్పణ నియమాలు ఒకటిగానే ఉన్నాయి: ఇశ్రాయేలీయులు గొర్రెపిల్ల మగదైనను ఆడుదైనను అది "నిర్దోషమైనదిగా" ఉన్నంతవరకూ అర్పించవచ్చును (3:6). **యెహోవా యెదుట** అర్పించు **గొర్రెపిల్ల అర్పణములో** (3:7), [దాని] **తలమీద అతడు తన చెయ్యి ఉంచి** అప్పుడు **దానిని వధింపవలెను.** యాజకులు **బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను** (3:8). గొర్రెపిల్ల యొక్క కొన్ని భాగములు (3:10) **యెహోవాకు హోమరూపముగా** అర్పించబడాలి (3:11). సాధారణంగా, బలిపీఠముమీద అర్పించబడిన జంతువు యొక్క భాగములు, ఒకడు "మందలో" నుండి సమాధాన అర్పణను అర్పించునప్పుడు కోరదగిన [భాగములకు] సమాంతరంగా ఉన్నాయి (3:1-5). వ్యత్యాసము ఏమనగా గొర్రెపిల్ల యొక్క **ముడ్డిపూస మొదలుకొని క్రొవ్విన తోక అంతయు** తీసి (3:9) గొర్రెపిల్ల యొక్క ఇతర భాగాములతో కలిపి బలిపీఠముమీద అర్పించాలి. "క్రొవ్విన తోక" పశువులలో కనిపించదు.

ఇక్కడ పెద్ద-తోక కలిగిన గొర్రెను పర్యవేక్షణలో ఉంది. ఈ పాలస్తీన గొర్రెల జాతులకు అదనపు వెన్నుపూస ఉంటుంది అది అదనపు శరీర క్రొవ్వును తోకలో కూర్చుటకు సహాయపడుతుంది" అని Harrison వ్రాసెను. ప్రాచీన కాలం నుండి కూడా జంతువు యొక్క ఈ భాగము "ఒక రుచికరమైన పదార్థము"గా పరిగణించబడుతుంది అని కూడా చెప్పెను.[9] ఒక్క తోక మాత్రమే ముప్పై పౌండ్లు బరువు ఉంటుంది.[10]

## మేకలో నుండి సమాధాన బలి (3:12-17)

**[12]అతడు అర్పించునది మేకయైనయెడల యెహోవా సన్నిధికి దానిని తీసికొని**

**రావలెను. [13]తాను దాని తలమీద చెయ్యి ఉంచి ప్రత్యక్షపు గుడారమునెదుట దానిని వధింపవలెను. అహరోను కుమారులు బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. [14]తాను దానిలో అర్పించు ఆంత్రములను కప్పు క్రొవ్వును ఆంత్రములమీది క్రొవ్వు అంతటిని [15]రెండు మూత్ర గ్రంథులును వాటిమీది డొక్కలపైనున్న క్రొవ్వును రెండు మూత్ర గ్రంథులపైనున్న కాలేజముయొక్క వపను యెహోవాకు హోమముగా అర్పింపవలెను. [16]యాజకుడు బలిపీఠముమీద వాటిని దహింపవలెను. క్రొవ్వంతయు యెహోవాదే; అది సువాసనగల హోమరూపమైన ఆహారము. మీరు క్రొవ్వునైనను రక్తమునైనను తినకూడదు. [17]అది మీ తరతరములకు మీ నివాసస్థలము లన్నిటిలోను నిత్యమైన కట్టడ.**

**వచనములు 12-17.** మందలోనుండి ఇచ్చు అర్పణకు సంబంధించిన నియమము - అది మగదైనను లేదా ఆడుదైనను కానీ కళంకము లేనిదిగా ఉండాలి (3:6) - అనునది **మేకకు** కూడా వర్తించబడింది (3:12). మేకను సమాధాన అర్పణగా అర్పించు నియమాలు "మందను" (3:1) అర్పించు నియమాలతో సమానముగా ఉన్నవి. వచనము 13 నుండి 16 వరకు దాదాపు 2 నుండి 5 వచనముల యొక్క నకిలీలుగా ఉన్నవి. ఒక వ్యత్యాసము ఏమనగా మేకను అర్పించు హెచ్చరికలు ఇలా చెప్తుంది, **జంతువు హోమరూపమైన ఆహారముగా** బలిపీఠముపై అర్పించబడాలి (3:16; 3:11 చూడండి). ఆహారము అని చెప్పబడినది అలంకార రూపకముగా తీసుకోవాలి. దేవుడు అలాంటి బలిని ఆనందించెను గనుక, అది ఆయనకు "ఆహారము"వలె ఉంది; అది ఆయన "ఆకలిని" అనగా ఆయన ప్రజలు దీవించబడాలను కోరికను తృప్తి పరచెను. బలి "ఆహారము"గా మాట్లాడబడెనను సత్యము లేవీయకాండములోని నియమాలు అన్యులు ఆరాధించు దేవతలతో దేవుడు (యూదుల దేవుడు) పోల్చుతున్నాయను అపార్థం చేసుకొనకూడదు. అన్యుల నమ్మకం ఏమనగా వారిని పోషించుటకు భౌతిక ఆహారమును కోరెను. దానికి విరుద్ధంగా, దేవుడైన యెహోవా, ప్రపంచము యొక్క ఉనికికి అవసరమైన ప్రతిదానిని ఇస్తూ దానిని పోషించుచున్నాడు (అపొ. 17:24-28). 3:5వలె, **సువాసనగల హోమము** అనునది బలి దేవునిని ఇష్టపెట్టాలని సూచిస్తుంది (3:16).

వచనములు 16 మరియు 17 మునుపు చెప్పబడని సమాచారమును చేర్చుతాయి. **క్రొవ్వంతయు** యెహోవాదే (3:16) మరియు ఇశ్రాయేలీయులు **క్రొవ్వునైనను రక్తమునైనను తినకూడదు** (3:17) అని వాక్యభాగము చెప్తుంది. రక్తము తినకుండా నిషేధించుట అనేది క్రొత్త విషయము కాదు (ఆది. 9:4 చూడండి), కానీ క్రొవ్వును తినకుండా నిషేధించడం అనేది క్రొత్త విషయమే.[11] సమాధాన బలిగా ఒక మేకను అర్పించు నేపథ్యములో కనుగొనబడినట్లుగా, సాధారణ సూత్రమును వాక్యభాగము తెలియజేస్తుంది. R. Laird Harris ఈ విధముగా చెప్పెను, 7:25లోని సమాంతరము బలిగా అర్పించబడు నిషేధించబడిన క్రొవ్వు పరిమాణమును తగ్గించినను 3:17 ఒక సామాన్యమైన కథనము.[12] ఇశ్రాయేలీయులు రక్తమును తినకుండా నిషేధించబడినట్లుగా, క్రొవ్వు కూడా నిషేధించబడెను. అది **మీ తరములకును మీ నివాసస్థలములన్నిటిలోను నిత్యమైన కట్టడ** (3:17) అని చెప్పుట ద్వారా ఈ

నియమము ఒత్తి చెప్పబడెను. మరో మాటల్లో, "ఇశ్రాయేలీయులతో నిబంధన ఉన్నంతకాలము వారు రక్తమును మరియు క్రొవ్వును ముట్టకూడదు."[13]

## సమాధాన బలి యొక్క ప్రాముఖ్యత

వ్యక్తిగత ఇశ్రాయేలీయుల యొక్క ఆత్మీయ జీవితములో సమాధాన అర్పణ ఒక ముఖ్యమైన భాగంగా ఉన్నది. అధ్యాయము 7, మూడు విధములైన సమాధాన అర్పణలను గూర్చి తెలియజేస్తుంది: "కృతజ్ఞత" అర్పణ (7:12), "మ్రొక్కుబడి" అర్పణ (7:16), "స్వేచ్ఛార్పణ" (7:16). అందుచేత, ఇశ్రాయేలీయుడు వివిధ సందర్భాల్లో సమాధాన అర్పణనను స్వేచ్ఛగా అర్పించవచ్చును: ముఖ్యముగా అతడు కృతజ్ఞత కలిగియున్నప్పుడు, ఆయన దేవునితో చేసికొనిన మ్రొక్కుబడిని నెరవేర్చినప్పుడు, లేదా ఆయన దేవునికి కృతజ్ఞత తెలుపాలనుకొనినప్పుడు మరియు దేవునియందు ఇతరులతో సహవాసమును ఆనందించినప్పుడు. వ్యక్తిగత కుటుంబీకులకు, సమాధాన అర్పణ అనునది "పండుగ విందు దేవాలయములో లేదా దేవాలయపు సమీపమున జరుపుకొనుటకు ముందు చేయబడుతుంది.[14]

రాజ్యము యొక్క ప్రజా జీవితములో కూడా సమాధాన అర్పణ ముఖ్యమైనది. ఆలయ ప్రతిష్ట సమయములో, "ఇరువది రెండుపేల యెడ్లను, లక్ష యిరువదివేల గొఱ్ఱెలను సొలొమోను సమాధానబలులుగా యెహోవాకు అర్పించెను" (1 రాజులు 8:63). ఆ ఆనందిత సమయములో జంతువులు అర్పణలను జనసమూహము విందు చేసుకొనిరి!

సమాధాన అర్పణ యొక్క ప్రాథమిక అర్థం ఏమిటి? "పాపక్షమాపణ దేవునితో మరియు దేవుని ప్రజలతో సహవాసమునకు దారితీస్తుందను సత్యమును ఒత్తి చెప్తుంది" అని Warren W. Wiersbe చెప్పెను.[15] అది (సమాధాన అర్పణ) దేవునికి మరియు ఆయన ప్రజలకు మధ్య సమాధానము మరియు "శ్రేయస్సు స్థితి"ని ప్రతిబింబించు "ఆరాధికుల యొక్క సహవాసపు వేడుక" అని Richard E. Averbeck సూచించెను.[16]

ఈ అర్పణ యొక్క ఆచారముల వెనుక ఉన్నటువంటి నియమాలు సమాధాన అర్పణకు బాగా పేరు పెట్టాయని సూచిస్తుంది. ఇది వేడుక చేసుకొనుటకు మరియు సమాధానమును కలిగియుండుటకు - దేవునికి మరియు మానవునికి మధ్య సమాధానము, మరియు మానవునికి మరియు మానవునికి మధ్య సమాధానము, మరియు మానవునిలో (అంతరంగములో) సమాధానము కలిగియుండుటకును ఉపయోగించబడెను. అర్పణను అర్పించుచున్న ఆరాధికుడు దేవుని కృప కోరేవాడు మరియు క్షమాపణను కోరేవాడు, కానీ అలాంటి అర్పణను తెచ్చుటవలన అతడు దేవునితో మమేకమైనాడు అని సూచిస్తుంది. కుటుంబీకులతో మరియు స్నేహితులతో కలసి అతడు అతని భాగమును సహవాసము విందులో భుజించినప్పుడు, తనకు ఇతరులతో ఉన్నటువంటి ఏకత్వమును వేడుకగా జరుపుకొన్నారు - వారందరు ఏకత్వమును పంచుకొనెను ఎందుకనగా దేవునితో వారుకున్న సంబంధమును బట్టి. అలాంటి భోజనము ఈ ఏకత్వము యొక్క అభివృద్ధికి దోహదపడింది. "సమాధానము" లేదా "శ్రేయస్సు" ఈ రెండు కూడా సమాధాన అర్పణ యొక్క ప్రతిఫలము.

# అన్వయము

## సమాధానము కలిగియుండుట (అధ్యా. 3)

పాత నిబంధనలోని సమాధాన బలి క్రైస్తవులకు నేడు అవసరమైన సమాధానమును జ్ఞాపకం చేస్తుంది. తరచు యుద్ధములో ఉంటున్నటువంటి ప్రపంచంలో మనం జీవిస్తున్నాము. మన సమాధానమును ఎలా కనుగొనగలము?

*దేవునితో మనకు సమాధానం కావాలి.* మనం పాపము చేసినప్పుడు, దేవుని నుండి మనము వేరైపోయి ఆయనకు శత్రువులమైతిమి (యెషయా 59:1, 2; రోమా. 5:10); అయినను దేవుడు మనతో సమాధాన పడాలని ఆశించెను. క్రొత్త నిబంధన సందేశము ఏమనగా "దేవునితో సమాధానపడుము" (2 కొరింథీ. 5:18-21). మన పాపములను కొట్టివేయుటకై - లేదా మన పాపములకు ప్రాయశ్చిత్తంగా సిలువలో మరణించుటకు తన కుమారుడైన యేసు క్రీస్తును ఇచ్చిన దేవుని కృపవలన సమాధానం సాధ్యమౌతుంది (రోమా. 3:23-25; 1 యోహాను 2:2). ఆయన మరణము వలన, ఒకప్పుడు దేవుని శత్రువులమైన మనము, మిత్రులముగా మారవచ్చును (ఎఫెసీ. 2:12-14). ఆయనతో మనము సమాధానపడవచ్చును (రోమా. 5:1).

*మనలో సమాధానము అవసరం.* ఈ లోక ఆశలు మనలను క్రిందకు లాగుతాయి. మన ప్రాణములపై మాంద్యము మరియు నిరుత్సాహం బరువుగా ఉంటాయి. అయితే, మనము దేవునితో సమాధానముగా ఉన్నాము గనుక మనలో కూడా సమాధానము ఉంటుంది. మన పాపముల నుండి మనము క్షమించబడియున్నామని మరియు పరలోకపు మార్గములో ఉన్నామని తెలుసుకొన్నప్పుడు ". . . సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము . . ." (ఫిలిప్పీ. 4:7). "శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను" అని యేసు చెప్పినప్పుడు (యోహాను 14:27), ఆయన మనతోను అదే విధముగా అపొస్తలులతోను మాట్లాడుచున్నాడని మనము నమ్ముతాము. యేసు నుండి మనము పొందుకొనిన సమాధానము జీవితములోని సమస్యలను దూరము చేయదు: బదులుగా సమస్యలను ఎదుర్కొనుటకు సహాయము పొందుకొను జీవితము. ఇది ప్రపంచ ప్రజలు ఆనందించు సమాధానము కాదు; మన ప్రభువు చెప్పెను, "శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు" (యోహాను 14:27). మనము శ్రమ కలిగినను, క్రీస్తులో మనకు సమాధానము ఉంటుంది (యోహాను 16:33). క్రీస్తు ఇచ్చు సమాధానము నిజమైన సమాధానము, అద్భుతమైన సమాధానము, ఈ లోకములో ఎవరైనా ఆనందించవచ్చును.

*ఇతరులతో మనకు సమాధానము అవసరం.* మనలో చాలామందికి ఇతరులతో సమస్యలు ఉంటాయి. మనము దేవునితో సమాధానముగా ఉన్నాము గనుక ఇతరులతో కూడా మనము సమాధానముగా జీవించగలము. మనము ప్రపంచ ప్రజల మధ్యలో నివసిస్తున్నాము గనుక మనకు సమస్యలు వస్తాయి కానీ మన పొరుగు వారితో సమాధానముగా ఉండుటకు మనము చేయదగినది మనము చేయాలి (రోమా. 12:18). తదుపరి, మనము జీవించవలసిన విధముగా మనము జీవిస్తే - ఇతరులు

మనకు ఈ విధముగా చేయాలని భావించిన రీతిగా మనము ఇతరులకు చేస్తే - మన పొరుగు వారితో మనము వివాదాస్పదంగా ఉండము. ఇతరులతో నిజమైన సమాధానమును ఆనందించేది సంఘములోనే. దేవుని పట్ల మనకున్న సాధారణమైన ప్రేమ, క్రీస్తులో మనకున్న రక్షణ ఇతరులతో మనలను కట్టిపడేస్తుంది; మనము ప్రేమించగలము మరియు ప్రేమించబడగలము; మనము ఇతరులను ఆదరించగలము మనము ఆదరించబడగలము. సహోదర ప్రేమ ఇతర మనుష్యులతో మన సంబంధములలో సమాధానమును ఏర్పాటు చేస్తుంది.

క్రైస్తవునికి, శాంతి కొరకు ఉన్నటువంటి అవకాశాలు మంచివి! మనము దేవునితో సమాధానముగా ఉన్నాము; మనము మనలో సమాధానమును అనుభవించగలము. సమాధనమను గొప్ప దీవెనకు ప్రతిగా మనము ఏమి చేయగలము? (1) మనకు అందుబాటులో ఉన్నటువంటి సమాధానమును మనము అనుభావిస్తున్నామను నిశ్చయతను కలిగి ఉండాలి. (2) మనము దేవునితో సమాధానపడాలను సందేశమును ఇతరులతో తప్పక పంచుకోవాలి.

## సమాధాన బలి: దేవునితో సహవాసపు విందు (అధ్యా. 3)

దహన బలులను గూర్చి మరియు ధాన్య నైవేద్యమును గూర్చి అధ్యయనం చేసిన పిమ్మట, సమాధాన బలిను గూర్చి చదువుచుండగా వివరణలు మరియు సారుప్యతలు అస్పష్టంగా ఉన్నట్లు కనిపిస్తుంది. మూడు సారుప్యంగా ఉన్నాయి గనుక అవి దేవునికి అర్పించు "సువాసన" బలి నియమాల క్రింద వస్తాయి. సమార్పణ చేయబడిన వ్యక్తి యొక్క జీవనోపాధి నుండి ఆ మూడు అంకితం చేయబడెను. దేవునికి అర్పించబడుటకు అత్యుత్తమమైనది ఎన్నుకొనబడుతుంది. అలాంటి అర్పణలు "దేవుని ఆహారముగా . . . సూచించబడెను" (21:8, 17, 21, 22; 22:25).

ఒక వ్యత్యాసం ఏమనగా సమాధాన అర్పణలో మంచి భాగములు, క్రొవ్వు పదార్థములు బలి కొరకు ఏర్పాటు చేసుకొనబడాలి. "క్రొవ్వు" మరియు "లావు" అనేవి తరచు లేఖనములో ఉత్తమమైన భాగములుగా మరియు ధనికమైనవిగా పరిగణించబడినట్లు సూచించబడుతుంది. ఈ అర్పణలో క్రొవ్వు భాగములన్నియు ఆయనకు అర్పించబడాలని దేవుడు హెచ్చరించినప్పుడు, ఆయనకు ఉత్తమమైనది ఇవ్వబడెనని సూచించబడుతుంది. ఆయనే సృష్టికర్తగా మరియు ప్రతిదానిలో ఉత్తమమైనది పొందదగినవాడుగా ఇశ్రాయేలు ఆయనను చూడాలను అయన ఆశలో ఈ నియయము పునరావృతం చేయబడెను. ఆయన కృప ద్వారా ఆయన అనుమతించిన ఒకేఒక్క వ్యత్యాసము ఏమనగా వివిధ స్థాయిల అర్పణల యొక్క అవసరతలోకనిపించిన ఆర్థిక తేడాలు మాత్రమే.

సమాధాన బలి యొక్క మరొక ప్రత్యేకమైన విషయం ఏమనగా మొదటగా దేవుడు కోరుకొనినది చేయాలి. అరాధికుని కేటాయించబడినది తరువాత వర్తిస్తుంది. మన స్వార్థ ప్రపంచంలో ఈ నియయము నొక్కి చెప్పాలి. నేడు ప్రజల యొక్క సాధారణ వైఖరి ఏమనగా "దానిలో నాకేమి ప్రయోజనం?" తనకంటే ముందు దేవునిని మరియు ఇతరులను ఉంచవలసిన అవసరత ఎంత ముఖ్యమైనదో యేసు ఒత్తి చెప్పెను:

"పుచ్చుకొనుటకంటే ఇచ్చుట ధన్యము" (అపొ. 20:35).

ఇంకను సమాధాన బలులకు మధ్య మరియు ఇతర రెండు బలుల మధ్యను మరొక వ్యత్యాసము కనిపిస్తుంది. దహన బలి లేదా ధాన్య నైవేద్య బలులు అర్పించబడినప్పుడు, ప్రధమంగా ఆరాధికుని పని అయిపోయినట్లే. దహన బలి పూర్తిగా దేవునికి చెందుతుంది. ధాన్య నైవేద్య అర్పణలో, భాగము అర్పించబడిన తరువాత, మిగతా భాగము యాజకులకు ఇవ్వబడేది. ఈ భాగము యాజకుల బ్రతుకుతెరువు కొరకు నియమించబడెను ఎందుకనగా వారు దేవుని బల్ల యెదుట సేవచేయువారు గనుక. సమాధాన అర్పణకు సంబంధించి, అర్పణలోని కొంత భాగము ఆరాధికుడు కూడా తినేవాడు. బహుశా ఇక్కడ మనకు సమాధాన బలి యొక్క ముఖ్యభాగము మరియు ముఖ్యమైన ఉద్దేశము తెలుస్తుంది: దేవుని సముఖము యెదుట ఆరాధికుడు పాలుగొనుట మరియు యాజకుడు కూడా పాల్గొనుట.

*సమాధాన అర్పణలను చేయుట.* బైబిల్లో, నియమము లేదా ఆజ్ఞ ఒకచోట ఇవ్వబడతాయి తదుపరి ఆ నియమము లేదా ఆజ్ఞ ఏ విధముగా కొనసాగించాలను విషయమును గూర్చి మరొకచోట ఇవ్వబడుతుంది. మోషే ద్వారా దేవుడు ఇచ్చిన ఆదేశం ఇక్కడ ఉంది. అర్పణలు మరియు వాటి విధానాలకు సంబంధించిన ఆయన ఆదేశాలు మరియు ఆజ్ఞలు లేవీయకాండములో కనుగొనబడతాయి. అయితే, అవి ఏ విధముగా నిర్వహించబడాలో కొన్ని ఉదాహరణలు ద్వితీయోపదేశకాండములో వ్రాయబడినవి. ద్వితీయోపదేశకాండము 12 యొక్క నేపథ్యము ప్రత్యక్ష గుడారము మరియు దేవుని మార్గములను గూర్చిన నియమాలను గూర్చి మరి ప్రత్యేకముగా వారి బలి అర్పణల విందును గూర్చి మాట్లాడుతుంది. ద్వితీయోపదేశకాండము 12:6, 7, 17, 18లో, సమాధాన అర్పణ భోజనము వలె, పరిశుద్ధమైన వాటిని వారు తినునప్పుడు స్థలమును వారు ఎన్నుకొనకూడదు; వారు ఆయన యెదుట భుజించాలని దేవుడు నియమించియున్నాడని మోషే చెప్పెను. సమాధాన బలి యొక్క భోజనము ప్రత్యక్ష గుడారపు ప్రాంగణము గోడల లోపల యాజకుల యెదుట చేయాలి అని దేవుడు ఉద్దేశించియున్నట్లుగా సూచించబడుతుంది.

సమాధాన అర్పణను గూర్చిన ఒక రహస్య ప్రశ్న ఇది: ఇది ఇశ్రాయేలీయుల ద్వారా దేవునికి అర్పించబడిన విందా, లేక ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన విందా? ఆతిథ్యమిచ్చువారెవరు, మరియు అతిథి ఎవరు? ఇశ్రాయేలు చుట్టూనున్న అన్య రాజ్యములలో, విందు అనేది దేవతలకు/దేవుళ్లకు ఆరాధికుడు సమర్పిస్తాడనునది సాంప్రదాయం. నినెవెకు చెందిన ఏసర్హద్దోనును గూర్చి అష్షూరులో ఉన్న శాసనములో, ఈ ఆలోచన చెప్పబడింది:

> "నా రాజ్యము యొక్క గొప్ప అంతఃపురమును నేను అందముగా చేసుకొన్నాను, మరియు 'ప్రపంచంతో పోటీపడు అంతఃపురముగా' నేను దానిని పిలచాను. Ashur, నినెవె యొక్క Isthar, అష్షూరు దేవతలు మరియు వారందరితో నేను విందు చేసితిని. బాధితులు, విలువైనవారు మరియు అందమైనవారు, వారియెదుట నేను అర్పించబడితిని, మరియు నా బహుమతులు అందుకొనునట్లు చేసితిని."[17]

అన్య సంస్కృతిలో మానవుడు నిర్వాహకుడుగా ఉన్నాడని ఈ అంశము

తెలియజేస్తుంది. అయితే, లేవీయకాండము ఆదేశములలో అంశము తిరగబడినట్లు కనిపిస్తుంది. ఎటువంటి బలులు అర్పించబడాలో మరియు ఏ పద్ధతిలో అవి అర్పించబడాలో ఆరంభములో దేవుడు వాటిని గూర్చి హెచ్చరికలను ఇచ్చెను. ఆ హెచ్చరికలను జరిగించిన పిమ్మటే దేవుని ఇతర హెచ్చరికలు వర్తించబడేవి. అప్పుడు ఆ బలిలోని ఆరాధికునికి సంబంధించిన భాగము మరియు యాజకుని భాగమును పొందుకోవాలి. ఈ విధముగా, ఆయన విందులో (బల్ల యెదుట) దేవుడే ఆతిథ్యమిచ్చువాడు, మరియు ఆరాధికుడు అతిథి. ఇశ్రాయేలు ఆహ్వానించబడెను, మరియు దేవుని సొంత భోజనపు బల్ల యెదుట ఆయన భుజించెను. సమాధాన మరియు సహవాసపు ఆహ్వానము దేవునిచేత స్నేహితుని నుండి స్నేహితునికి ఇవ్వబడినట్లుగా విస్తరించబడింది. ఎంత అందమైన సూచన! ఆయనతో సన్నిహితముగా సహవాసమును ఎలా కలిగయుండాలో దేవుడు ఇశ్రాయేలుకు బోధించెను. వారు శతాబ్దాలుగా భోజనపు సహవాసమును కలిగియున్నారనుటకు ఇది సూచనగా ఉంది. ఒక పరిశీలన ప్రస్తావించబడాలి మరియు ఇది తరువాత పూర్తిగా పరిగణించబడుతుంది: ఇది పాపపరిహారార్థ అర్పణ ద్వారా నెరవేర్చబడిన సమాధానము మరియు పరసతం లేనిదానిని గూర్చిన ఆలోచన. ఆరాధికుడు దేవునితో సరియైన సంబంధములో ఉన్నాడు ఎందుకనగా రక్తము జోక్యము చేసుకొనెను గనుక. వేరుబంధము కలిగించినదేదైనాసరే పాపపరిహారార్థ అర్పణ చేత సరైపోతుంది. ఇది నెరవేరబడిన తరువాత, సమాధాన అర్పణ అనుసరించబడుతుంది.

*క్రీస్తు, మన సమాధాన అర్పణ.* క్రీస్తును గూర్చి బైబిల్లో ఇవ్వబడిన ఛాయా రూపము మరియు నిజ రూపమును మనము గ్రహిస్తూ వస్తున్నాము. అందువలన, మన మనస్సులు, క్రొత్త నిబంధన గ్రంథములో యేసు మన సమాధాన అర్పణగా తెలియజేయు సూచనలతో నిండిపోయాయి. ఒక వాక్యభాగము పౌలు వ్రాసిన ఎఫెసీ పత్రికలో కనిపిస్తుంది:

> అయినను మునుపు దూరస్థులమైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తమువలన సమీపస్థులైయున్నారు. *ఆయన మన సమాధానమైయుండి* మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన *ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి,* తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు. *మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధిని చేరగలిగియున్నాము* (ఎఫెసీ. 2:13-18; వక్కాణం చేర్చబడెను).

సమాధానబలుల అర్పణ సందర్భములో, దేవునికి అర్పించబడిన బలిపశువు మరియు బల్లపై ఆరాధికునికి ఉంచబడిన ఆహారము రెండు ఒకటే. అయినను, మనకొరకు ఆయనను దేవునికి అర్పించుకొనిన యేసుక్రీస్తు, దేవుని బల్ల యెదుట

క్రైస్తవునికి ఆహారముగా మారెను. క్రైస్తవునికి, ఇది, ప్రభువు భోజనపు సహవాసపు విందులో కనిపిస్తుంది. యేసు దినములలోని యూదులు అటువంటి సంబంధమును అర్థం చేసుకొనలేకపోయారు. యేసు మాటలను వారి మధ్యలో ప్రశించుకొన్నారు: "ఈయన తన శరీరమును ఏలాగు తిననియ్యగలడు?" (యోహాను 6:52). అయితే, "నేనిచ్చు ఆహారము లోకమునకు జీవముకొరకైన నా శరీరము" అని యేసు స్పష్టముగా చెప్పెను (యోహాను 6:51). సమాధాన అర్పణను గుర్చిన నియమము యొక్క కాంతి యూదులకు కొట్టెను ఎందుకనగా "మరియు నీవు సమాధానబలుల నర్పించి అక్కడ భోజనము చేసి నీ దేవుడైన యెహోవా సన్నిధిని సంతోషింపవలెను" అని మోషే చెప్పెను (ద్వితీ. 27:7). వారు ఇప్పుడు తినవలసిన శరీరము ఆయనే అని అలా చేయుట ద్వారా నిత్యము జీవిస్తారని మెస్సీయా వారి మధ్యలో ప్రకటించుచుండెను (యోహాను 6:33, 55, 57).

ఆయన సంఘములో నూతన నిబంధన క్రైస్తవులముగా దేవుడు మనకిచ్చిన దీవెన ఎంత గొప్పది! ప్రతి ఆదివారము ప్రభు భోజనమును జరుపుకొనుటకు మనము కూడుకొనినప్పుడు తనతో కూడా వారపు సహవాసమును ఆయన మనకు అప్పగించెను. ఈ విందును గూర్చి మరియు భోజనమును యేసు (దేవుడు) తానే ఏ విధముగా నిర్వహించెనో దానిని గూర్చి పౌలు మనకు జ్ఞాపకము చేసెను (1 కొరింథీ. 11:23-26). రొట్టె ఆయన శరీరమని మరియు ద్రాక్షారసము ఆయన సిలువలో కార్చు రక్తమని యేసు చెప్పెను. రాజ్యములో, ఆయన సంఘములో ఆయన బల్ల చుట్టూ మనము కూడుకొనినప్పుడు విందును కొనసాగించెదనని చెప్తూ విందును ముగించెను (మత్తయి 26:29).

*ముగింపు.* రెండు నిబంధన ప్రజలైన దేవుని ప్రజలకు దేవుడు ఎంత గొప్ప సహవాసమును అనుగ్రహించెను! నేడు దేవునితో మనకున్న సహవాసమును మరియు ఐక్యతను మెచ్చుకొనవలసిన సవాలు క్రొత్త నిబంధన యుగములో మనకు ఉంది.

Max Tarbet

---

సూచనలు

[1]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1977), 1116. "షాలోం" అనేది అభినందన/పలకరింపు ఇది నేటివరకు యూదుల చేత ఉపయోగించబడుతుంది. [2]George A. F. Knight, *Leviticus*, The Daily Study Bible (Philadelphia: Westminster Press, 1981), 22. [3]Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 77. [4]మిగతా వివరణలు లేవీయకాండము 7లో ఇవ్వబడినవి. [5]Richard E. Averbeck, "Sacrifices and Offerings," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 715. [6]Ibid. [7]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980), 58. [8]C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans

Publishing Co., 1959), 300. [9]Harrison, 59. [10]Paul Leslie Garber, "Sheep; Shepherd," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 4:463.

[11]లేవీయకాండము 7:23-27 కూడా క్రొవ్వును మరియు రక్తమును భుజించుటను నిషేధిస్తుంది మరియు అలా చేసినవారు ఆయన ప్రజలలో నుండి "కొట్టివేయబడును" అని చెప్పాడింది. [12]R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 544. [13]Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 (Shreveport, La.: Lambert Book House, 1974), 9. [14]Wenham, 75. [15]Warren W. Wiersbe, *Be Holy* (Wheaton, Ill.: Victor Books, 1994), 25. [16]Averbeck, 715. [17]S. H. Kellogg, *The Book of Leviticus*, 3rd ed. (n.p.: A. C. Armstrong and Son, 1899; reprint, Minneapolis: Klock & Klock Christian Publishers, 1978), 91.